క్లుప్తంగా

రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారు



మాట్లాడుతున్న తీన్మార్ మల్లన్న

అర్వపల్లి : రాష్ట్రంలో ప్రజలు ఈ ఎన్నికల్లో మార్పు కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ తీన్మార్ మల్లన్న అన్నారు. తుంగతుర్తి కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేలు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం అర్వపల్లిలో జరిగిన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలు వెంటనే అమలవుతాయని చెప్పారు. స్థానికుడు, తెలంగాణ ఉద్యమకారుడైన మందుల సామేలును ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు అన్నెపర్తి జ్ఞానసుందర్, పర్రెపాటి యుగేంధర్, డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం తదితరులు పాల్గొన్నారు.

మీ ప్రాంత బిడ్డనై వచ్చా.. ఆశీర్వదించండి

మద్దిరాల : మీ ప్రాంత బిడ్డనై వచ్చా.. ఆశీర్వదించి గెలిపించండి అని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేల్ అన్నారు. మంగళవారం గుమ్మడవెల్లి, కుక్కడం, కుంటపల్లి, రెడ్డిగూడెం, రామచంద్రాపురం గ్రామాల్లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడిపాటి నర్సయ్య, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు అన్నెపర్తి జ్ఞానసుందర్, మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ మార్త కృష్ణమూర్తి, వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మద్దెల భిక్షపతి, రాములు, తీసుకల సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన వారిని శిక్షించాలని ఫిర్యాదు

అర్వపల్లి : ఆత్మకూరు మండలం గట్టికల్‌లో సూర్యాపేట బీఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జానయ్య ఎమ్మెల్యేగా విజయం సాధిస్తాడని జీర్ణించుకోలేకనే దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈదాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఎస్పీ మండల అధ్యక్షుడు చెర్కుపల్లి లక్ష్మణ్ చెప్పారు.

ఎన్నికల్లో బీజేపీదే విజయం


ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

తిరుమలగిరి : తుంగతుర్తి బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు, కౌన్సిలర్ హన్మంతు యాదవ్ కోరారు. మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య, జ్యోతిరెడ్డి, మల్లయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

తిరుమలగిరి : కాంగ్రెస్ చేపట్టిన ఆరు గ్యారంటీ పథకాలే పేద ప్రజలకు మేలు చేస్తాయని ఆ పార్టీ నాయకుడు దుంపల కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం ఈదులపర్రె తండాలో పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రఘునందన్‌రెడ్డి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ రోడ్డు షోను విజయవంతం చేయాలి

నడిగూడెం : కోదాడలో బుధవారం మంత్రి కేటీఆర్ నిర్వహించనున్న రోడ్డు షోను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బడేటి చంద్రయ్య, ఎంపీపీ జ్యోతి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నడిగూడెం మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

24న కాంగ్రెస్ సభ

తిరుమలగిరి : ఈ నెల 24న తిరుమలగిరిలో జరిగే కాంగ్రెస్ బహిరంగ సభకు రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హాజరు కానున్నారని, సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్ కోరారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ బహిరంగ సభకు నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు భారీగా హాజరుకావాలని అన్నారు. ఈ సమావేశంలో పేరాల వీరేష్, జమ్మిలాల్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమైంది

- తుంగతుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి కిషోర్

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని, బీఆర్ఎస్‌తోనే సమగ్ర అభివృద్ధి సాధించామని తుంగతుర్తి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మంగళవారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని నెల్లిబండ తండా, ఈదులపర్రె తండా, తాటిపాముల గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొని మాట్లాడారు. గ్యారంటీ స్కీంలు అంటూ ప్రజల్లోకి వస్తున్న కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మవద్దని అన్నారు. గత పదేళ్లుగా నియోజకవర్గంలో రూ.6500 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయని, మూడవసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. తాటిపాముల, ఈదులపర్రె తండా, నెల్లిబండ తండా, అనంతారం గ్రామాలకు దేవాదుల ద్వారా సాగు నీటి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. నియోజకవర్గానికి కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు అందుతున్నాయని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే గాదరి కిషోర్‌ను పలువురు నాయకులు గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనీరాజశేఖర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : బీఆర్ఎస్ సర్కారే మళ్లీ రావాలని తుంగతుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మంగళవారం అన్నారు, సంగెం, గుడితండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని అన్నారు. నియోజకవర్గంలో 70ఏళ్ల కాంగ్రెస్ పాలనలో చేయలేని అభివృద్ధిని 9 ఏళ్ల కాలంలో చేసి చూపించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగేందర్‌రావు, ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, నల్లు రామచంద్రారెడ్డి, పులుసు యాదగిరి, ఏశమల్ల సుశీల, ఏలేజర్, సృజన్, కృష్ణ, దేవదాసు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


తిరుమలగిరి : నెల్లిబండతండాలో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ అభ్యర్థి కిషోర్‌కుమార్

ఎమ్మెల్యే కిషోర్‌ను గెలిపించాలి

నూతనకల్ : నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన ఎమ్మెల్యే కిషోర్‌ను గెలిపించాలని ఆయన సతీమణి కమల ప్రజలను కోరారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు తాళ్లసింగారంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, బద్దం ప్రశాంత్‌రెడ్డి, రేసు వెంకటేశ్వర్లు, గాజుల తిర్మల్‌రావు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


తుంగతుర్తి : సంగెంలో..


నూతనకల్‌లో ప్రచారం చేస్తున్న కమల

దళితుల ఆత్మబంధువు కేసీఆర్

పెన్‌పహాడ్ : దళితుల ఆత్మబంధువు కేసీఆర్ అని సీనియర్ న్యాయవాది, దళిత నాయకుడు తల్లమల్ల హసేన్ అన్నారు. మంగళవారం అనంతారం, పొట్లపహాడ్, నాగులపహాడ్ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా దళితుల అభివృద్ధి, సంక్షేమం కోసం దళితబంధు పథకం ద్వారా ఒక్కొక్కరికి రూ. 10లక్షలు ఇస్తున్నారని అన్నారు. గత తొమ్మిది సంవత్సరాల్లో దళిత విద్యార్థులను ఉన్నత శ్రేణి విద్యావేత్తలుగా తయారు చేయటకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని అన్నారు. గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, ఎస్సీ స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేశారని తెలిపారు. దళితులందరూ బీఆర్ఎస్ పక్షాన నిలబడి మంత్రి జగదీష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జిలకర చంద్రమౌళి, అనుములపురి సైదులు, చిప్పలపల్లి చిరంజీవి, మీసాల శ్రీనివాస్, గోలి సాంబయ్య, దాసరి దేవయ్య, గాజుల నర్సయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న దళిత న్యాయవాదులు

పోస్టల్ బ్యాలెట్ బాక్స్‌ల సీలింగ్ ప్రక్రియ పూర్తి

భానుపురి : 80 ఏళ్లు పైబడిన వృద్ధులు, వికలాంగుల ఓటింగ్ కోసం ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ బాక్స్‌ల సీలింగ్ ప్రక్రియ ముగిసింది. సూర్యాపేట ఆర్వో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి కె.వీరబ్రహ్మచారి ఆధ్వర్యంలో పోటీలో ఉన్న అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో పోస్టల్ బ్యాలెట్ల సీలింగ్‌ను పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆర్వో వీరబ్రహ్మచారి మాట్లాడారు. పోస్టల్ బ్యాలెట్ విధానంలో ఈ నెల 23నుంచి 25వ తేదీ వరకు వృద్ధులు, వికలాంగుల ఇంటివద్దనే ఓటింగ్ ప్రక్రియ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో శ్యాంసుందర్ రెడ్డి, అభ్యర్థులు, ఏజెంట్లు పాల్గొన్నారు.


సీలింగ్ ప్రక్రియ చేపడుతున్న అధికారులు

పేటలో బీజేపీ జెండా ఎగరడం ఖాయం

- బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు

దురాజ్‌పల్లి : సూర్యాపేట గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయమని బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం పెన్‌పహాడ్ మండలం నారాయణగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు మూకుమ్మడిగా బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి సంకినేని బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ సూర్యాపేటలో ఓడిపోతున్న మంత్రి జగదీష్‌రెడ్డిని గెలిపించుకోవడం కోసం నానా తంటాలు పడుతున్నాడని అన్నారు. నరేంద్రమోదీ పాలనలో వివిధ అభివృద్ధి పథకాల కింద విడుదల చేసిన నిధులతో సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గంలోని గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జాతీయ ఉపాధి హామీ పథకం పనులు, రైతు వేదికలు, వైకుంఠధామాలు, క్రీడా ప్రాంగణాల నిర్మాణం, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, వీధి దీపాల ఏర్పాటు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, సీసీ రోడ్లు, మురికి కాల్వల నిర్మాణం, విద్యుత్ మోటార్ల ఏర్పాటు, నీటి సరఫరా వంటి పనులు చేపట్టినట్లు తెలిపారు. స్వచ్ఛ భారత్ పథకం కింద వ్యక్తిగత మరుగుదొడ్ల కోసం కేంద్ర ప్రభుత్వమే నిధులు విడుదల చేసిందని అన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ పనులను తన ఖాతాలో వేసుకుందని ఆయన విమర్శించారు.


పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న సంకినేని వెంకటేశ్వరరావు

దిగుబడి రాక.. పత్తి రైతుల దిగాలు

- వర్షాభావం కారణంగా సరిగా ఎదగని పత్తి మొక్కలు
- అంతంతమాత్రంగానే కాయ, పూత
- ఒకసారి తీయగానే ఎర్రబారుతున్న చేలు

ఆత్మకూర్ (ఎస్) : పత్తి సాగు చేస్తున్నాడంటే ఆ రైతు ఇంట బంగారం పంట పండినట్టుగా గతంలో భావించేవారు. ఎకరానికి 10 నుంచి 12 క్వింటాల వరకు దిగుబడి రాగా సంక్రాంతి వరకు పత్తి తీత పనులు కొనసాగేవి. ఇటు రైతుకు పంట పండి మంచి లాభాలు వస్తుండగా.. అటు కూలీలకు పనులు దొరికేవి. కానీ రాను రాను ఈ పంట సాగుతో రైతులు చిత్తవుతున్నారు. ఓ ఏడు అధిక వర్షాలు, మరో ఏడు వర్షాభావ పరిస్థితులతో రైతులు పెట్టిన పెట్టుబడి చేతికందని పరిస్థితి నెలకొన్నది. ఈ నేపథ్యంలో ఏటేటా ఆత్మకూరు మండల వ్యాప్తంగా పత్తి సాగు తగ్గుతూ వస్తోంది. ఈ వానాకాలం మండల వ్యాప్తంగా 15000 ఎకరాల్లో పత్తి సాగు చేశారు. అయితే తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా ప్రత్తి పంట ఆశించిన మేరకు దిగుబడి రాలేదు. ఆగస్టు నుంచి వర్షాలు లేకపోవడంతో పత్తి చేలు అంతంత మాత్రమే పెరిగాయి. ఈ చెట్లకు కూడా కొద్ది మొత్తంలోనే కాయలు కాసాయి.


ఆత్మకూరులో ఎర్ర బారుతున్న పత్తి

పెట్టుబడి చేతికందని పరిస్థితి..

ప్రస్తుతం మండల వ్యాప్తంగా పత్తితీత పనులు కొనసాగుతుండగా ఇదే చివరి దశ అని రైతులు పేర్కొంటున్నారు. ఇప్పటివరకు ఒక్కో రైతు ఒకటి నుంచి రెండుసార్లు మాత్రమే చేనులో పత్తి తీశారు. ఈ క్రమంలో ఎకరానికి మూడు నుంచి ఐదు క్వింటాల పత్తి మాత్రమే రైతు ఇంటికి చేరింది. వర్షాలు లేకపోవడం కారణంగా పంట దిగుబడిపై రైతులు ఆశలు వదులుకున్న పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం వచ్చిన దిగుబడితో పెట్టుబడి కూడా పూడడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. పత్తి గింజలు విత్తిన మొదట్లో కురిసిన అధిక వర్షాలతో కలుపు విపరీతంగా పెరిగి ఆ ఖర్చులే అధికమయ్యాయని, దిగుబడి కంటే పెట్టుబడి ఖర్చులే పెరిగాయని రైతులు తెలుపుతున్నారు.

> **దిగుబడి తగ్గింది**
> ఈ వానాకాలం పత్తి దిగుబడి అంతంత మాత్రంగానే ఉంది. ఒకట్రెండుసార్లు పత్తి తీయగానే చేను ఎర్రబారిపోతుంది. దిగుబడి తగ్గడంతో పాటు ధర కూడా అంతగా ఉండడం లేదు. – పందిరి చంద్రారెడ్డి, రైతు

కిషోర్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం


అర్వపల్లి : కొమ్మాలలో ఇంటింటి ప్రచారం చేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి


తిరుమలగిరిలో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనీరాజశేఖర్

అర్వపల్లి : తుంగతుర్తి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి కోరారు. మంగళవారం కొమ్మాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే జాజిరెడ్డిగూడెంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్, కాసర్లపహాడ్‌లో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బొడ్డు రామలింగయ్యయాదవ్, సర్పంచ్ దబ్బేటి జ్యోతిరాణి, తిమ్మాపురంలో వైస్ ఎంపీపీ మారిపెద్ది భవానిశ్రీనివాస్‌గౌడ్‌లు ఇంటింటి ప్రచారం చేశారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు గంగదెరి వెంకటమ్మ, కుంభం ఉషారాణినాగరాజు, ఎంపీటీసీ బిక్కునాయక్, నాయకులు పాల్గొన్నారు.

గాదరి కిషోర్‌నే గెలిపించాలి

తిరుమలగిరి : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనీరాజశేఖర్ కోరారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏమోజు రవీందర్, లింగయ్య, నాని తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : ఎమ్మెల్యే గాదరి కిషోర్‌తోనే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ.రజాక్ అన్నారు. మంగళవారం చిన్నినెమిల గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్దన్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు తిరుమలరావు, మండల ప్రచార కమిటీ సభ్యులు రావుల వెంకన్న, సర్పంచ్ గౌతమిరాజు, ఎంపీటీసీ అవిలయ్య పాల్గొన్నారు.

కిషోర్‌కు మాదిగల సంపూర్ణ మద్దతు

అర్వపల్లి : తుంగతుర్తి అసెంబ్లీ ఎన్నికల్లో మాదిగలంతా బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కు సంపూర్ణ మద్దతిస్తున్నారని టీఎంఎస్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వరిగడ్డి చందుమాదిగ అన్నారు. మంగళవారం అర్వపల్లిలో నిర్వహించిన టీఎంఎస్ఎఫ్ రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. మాదిగలు రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కిషోర్ ఎంతో కృషిచేశారని చెప్పారు. సమావేశంలో జిల్లా నాయకుడు బందెల అర్వపల్లి, పందిరి యుగేందర్, కుంకుడుపాల రవి, జిల్లా కిరణ్, కలకోట్ల శైలేందర్, బోయిళ్ల తిరుమల్, అర్వపల్లి, రామకృష్ణ, పరమేష్, పృథ్వీ, మహేందర్, ప్రవీణ్, సైదులు, రాజశేఖర్, నాగరాజు, రమేష్ పాల్గొన్నారు.


మద్దిరాల : ప్రచారంలో పాల్గొన్న నాయకులు


అర్వపల్లిలో మాట్లాడుతున్న చందుమాదిగ

మాలధారణతో ప్రశాంతత

కోదాడరూరల్ : మాలధారణతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ అన్నారు. మంగళవారం కోదాడలోని గాలి రమేష్‌నాయుడు అయ్యప్ప సన్నిధానంలో మాలధారులకు ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ప్రారంభించాడు. కార్యక్రమంలో గాలి శ్రీనివాస్‌నాయుడు, సీతారాంసింగ్, సూర్యారెడ్డి, రంగా పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మునగాల : మండలంలోని విజయరాఘవపురంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలపై టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్రకోఆర్డినేటర్ కేఎల్ఎన్.ప్రసాద్ మంగళవారం పార్టీ కార్యకర్తలు, నాయకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయబోయే పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలపాటి ప్రవీణ్, సుంకరి పిచ్చయ్య, పాలపాటి రాజేష్, గుండు సతీష్, బత్తిని లక్ష్మీనారాయణ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఆర్ ప్రచారం

చివ్వెంల : ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మాజీ మంత్రి, సూర్యాపేట కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం చివ్వెంల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గుంజలూరు, తిరుమలగిరి, తుల్జారావుపేట, ఖాసీంపేట, వల్లభాపురం, ఉండ్రుగొండ తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వీరన్న నాయక్, సంధ్యారెడ్డి, పిట్టా రాంరెడ్డి, కుంట్ల ధర్మార్జున్, నాతాల రాంరెడ్డి, వేములపల్లి వాసుదేవరావు, చింతమల్ల రమేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన

నడిగూడెం : మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న షేక్.నజ్మీన్ ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి ఉపన్యాస పోటీల్లో ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతి పొందింది. ఈ సందర్భంగా ఆ విద్యార్థినిని బీఆర్ఎస్ పార్టీ నడిగూడెం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బడేటి చంద్రయ్య, బోనగిరి ఉపేందర్, ఎండీ.జలీల్, దున్నా సుధాకర్, ఎండీ.రఫీ, బొల్లం శ్రీను, ఎంవీ.రమణ, తదితరులు పాల్గొన్నారు.

టాయిలెట్లు లేక ప్రయాణికుల పాట్లు

- అర్వపల్లిలో టాయిలెట్లు నిర్మించని హైవే అధికారులు
- అత్యవసర సమయాల్లో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

అర్వపల్లి : సూర్యాపేట–జనగామ, నకిరేకల్–తానంచర్ల రెండు జాతీయ రహదారులు కలిసే కూడలైన అర్వపల్లిలో హైవే అధికారులు టాయిలెట్ల నిర్మాణాన్ని చేపట్టకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రెండు జాతీయ రహదారులు కలిసి వ్యాపారపరంగా అభివృద్ధి చెందుతున్న అర్వపల్లి జంక్షన్‌లో ఇంత వరకు మరుగుదొడ్ల నిర్మాణం జరగలేదు. అర్వపల్లి జంక్షన్ మీదుగా ప్రతిరోజు వాహనాల రద్దీ పెరుగుతోంది. అర్వపల్లి నుంచి హైదరాబాద్ దగ్గరిదారి కావడంతో చుట్టు పక్కల జిల్లాల ప్రయాణికులు, వాహన చోదకులు ఇక్కడి నుంచే రాకపోకలు సాగిస్తున్నారు. అలాగే ప్రతిరోజు అర్వపల్లికి వేలమంది తమ పనులకోసం వచ్చి వెళ్తుంటారు. కానీ అర్వపల్లిలో ప్రయాణికుల కోసం కనీస సౌకర్యమైన టాయిలెట్స్ నిర్మాణాన్ని అధికారులు మరిచారు. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అర్వపల్లి సెంటర్‌లో పబ్లిక్ కోసం మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించాలని పలువురు కోరుతున్నారు.


అర్వపల్లిలోని వైజంక్షన్

> **టాయిలెట్లు నిర్మించాలి**
> 
> రెండు హైవేల జంక్షనైన అర్వపల్లిలో టాయిలెట్ల నిర్మాణం ఎంతో అవసరం. హైవే విస్తరణలో భాగంగా అర్వపల్లిలో టాయిలెట్లు నిర్మిస్తారని అనుకున్నాం. కానీ హైవే అధికారులు పట్టించుకోలేదు. అర్వపల్లికి నిత్యం వచ్చిపోయే ప్రయాణికులు, మహిళలు టాయిలెట్స్ లేక ఇబ్బంది పడుతున్నారు.
> – మచ్చ నర్సయ్య, పీపీఎల్ రాష్ట్ర అధ్యక్షుడు

> **వినతిపత్రాలు ఇచ్చాం**
> 
> అర్వపల్లిలో టాయిలెట్లను నిర్మించాలి. టాయిలెట్ల నిర్మాణ విషయమై పదేళ్ల కిందటే అప్పటి అధికారులు, ప్రజాప్రతినిధులకు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రాలు ఇచ్చాం. సంబంధిత అధికారులు స్పందించి కనీసం ఇప్పటికైనా మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మించాలి.
> – దడిపల్లి వెంకట్, సామాజిక కార్యకర్త

బందోబస్తును పరిశీలించిన ఎస్పీ

సూర్యాపేట క్రైం : ప్రజా ఆశీర్వాద సభలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎస్పీ రాహుల్ హెగ్డే మంగళవారం సభాస్థలి వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. విజయవాడ– హైదరాబాద్ జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. జిల్లా అదనపు ఎస్పీ మేకా నాగేశ్వరరావుతో పాటు డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది 700 మంది బందోబస్తులో పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాద సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు


అనంతారం నుంచి తరలివెళ్తున్న నాయకులు

పెన్‌పహాడ్ : సూర్యాపేట జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల నుంచి ప్రజలు, కార్యకర్తలు మంగళవారం భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ మామిడి అనిత, పీఏసీఎస్ చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, మామిడి అంజయ్య, దంతాల వెంకన్న, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మామిడి పరందాములు, పుట్ట సతీష్, కట్ల నాగార్జున, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

నాణ్యమైన ధాన్యం తీసుకొస్తే మద్దతు ధర


ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలిస్తున్న ఏఈఓ

అర్వపల్లి : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని జాజిరెడ్డిగూడెం క్లస్టర్ విస్తరణాధికారిణి శోభారాణి చెప్పారు. మంగళవారం జాజిరెడ్డిగూడెం, రామన్నగూడెం, కాసర్లపహాడ్, పర్సాయపల్లి, బొల్లంపల్లి తదితర గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె సందర్శించారు. ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలించారు. ధాన్యంలో 17 శాతంలోపు తేమ ఉండేలా చూసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బొడ్డు పద్మ, కోటేశ్వరి, సువర్ణ, అంకిరెడ్డి సుజాత, రైతులు పాల్గొన్నారు.

మట్టపల్లిలో నృసింహుడి నిత్య కల్యాణం

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రీరాజ్యలక్ష్మీచెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకల్యాణాన్ని అర్చకులు మంగళవారం విశేషంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేకార్చనలు, మూలవిరాట్‌మూర్తికి, పంచామృతాభిషేకం, ఎదుర్కోళ్ల మహోత్సవం చేపట్టారు. స్వామి అమ్మవార్లకు నూతన పట్టువస్త్రాలు అలంకరించి కల్యాణ ఘట్టాన్ని పూర్తి చేశారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని క్షేత్రంలోని శ్రీపార్వతీ రామలింగేశ్వరస్వామికి మహాన్యాసపూర్వక ఏకాదశ మహారుద్రాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ నవీన్, అర్చకులు పాల్గొన్నారు.


కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ నాయకులు

నడిగూడెం : మండలంలోని చాకిరాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం కోదాడలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పద్మావతి సమక్షంలో వారు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారిలో గ్రామ మాజీ సర్పంచ్ రాంపల్లి భిక్షమల్లు, నాయకులు శ్రీనివాస్, నూకపంగు వెంకటేశ్వర్లు, చిర్ర రమేష్, చెరుకుపల్లి బొందయ్యతో తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, నాయకులు దేవబత్తిని రమేష్ ప్రసాద్, మాజీ సర్పంచ్ రాంపల్లి వెంకటేశ్వర్లు, చేకూరు శివ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మాలధారులకు అన్నదానం


అన్నదానంలో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు

మునగాల : మండల కేంద్రం శివారులో గల శ్రీహరిహరసుత అయ్యప్పస్వామి దేవాలయం ఆవరణలో మంగళవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదానంలో 190 మంది అయ్యప్ప మాలధారులు పాల్గొన్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ తడకమళ్ల శ్రీనివాసాచారి గురుస్వామి తెలిపారు. అన్నదానానికి కోదాడ పట్టణానికి చెందిన పబ్బతి నరేష్ – రజిత, మండల కేంద్రానికి చెందిన అక్కినేపల్లి రవి –సోమలక్ష్మి దంపతులు సహకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గురుస్వాములు వల్లోజు వెంకన్న, కుందూరు పుల్లారెడ్డి, తంగెళ్ల సాంబ, బొబ్బిలి సంజీవరెడ్డి, కొమ్ము ఈదారావు పాల్గొన్నారు.

దాతల దాతృత్వంతో అన్నదానం

కోదాడఅర్బన్ : కోదాడలోని అయ్యప్ప దేవాలయంలో మాలధారులకు మంగళవారం పట్టణానికి చెందిన వంగవేటి లక్ష్మణరావు, గీతారాణి, విజయకృష్ణ, శ్వేత, అభిరామ్, రాధాకృష్ణ, శ్వేత, తూముల ప్రసాద్, లలిత, లక్ష్మమ్మ, సాయిమనోహర్, బాలగోపాలకృష్ణల దాతృత్వంతో అన్నదానం చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు రేపాల ప్రసాదరావు, చల్లా రామ్మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గురుస్వామి రామనాథం పాల్గొన్నారు.